




# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 02-01-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 98 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## తక్కువ ఖర్చుతో గృహనిర్మాణాలకు ప్రాధాన్యం

### ప్రధానమంత్రి నరేంద్రమోడీ




విశాఖపట్నం : ప్రపంచంలోని వివిద దేశాల నుండి ఆధునిక టెక్నాలజీని సమకూర్చుకుని ఇక్కడి అవసరాలకు పరిస్థితులకు అనుకూలంగా మలచుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. శుక్రవారం ఉదయం ప్రధానమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా పిఎంఎవై (అర్బన్) మరియు ఆశా ఇండియా అవార్డులను అందజేశారు మరియు ప్రధానమంత్రి గ్లోబల్ హౌసింగ్ టెక్నాలజీ ఛాలెంజ్ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలలో ఆరు లైట్ హౌస్ ప్రాజెక్టులకు శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్సులో పిఎం నరేంద్ర మోడీ మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పేద, మధ్య తరగతి వర్గాలకు మన్నికైన, నాణ్యమైన ఇళ్లను తక్కువ ఖర్చుతో నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం పాధాన్యత ఇస్తుందని తెలిపారు.

గృహ నిర్మాణ రంగం లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తుందని, నగరాలలో నివసించే ప్రజల కోసం లక్షల ఇళ్ళను నిర్మిస్తున్నామని తెలిపారు. వలస కార్మికుల కోసం తప్పనిసరిగా నగరాలలో అందుబాటు ధరలో వసతి సౌకర్యం కల్పించాలని కోరారు. అవార్డులకు సంబంధించి పిఎంఎవై -అర్బన్ ఇళ్ళనిర్మాణం లో ఆంధ్రప్రదేశ్ దేశంలో 3 వ స్థానం లో నిలిచింది. ప్రాజెక్టు మోనిటరింగ్ టూల్స్ మరియు ఇన్నోవేటివ్ కన్‌ల స్ట్రక్షన్ టెక్నాలజీ లకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక కేటగిరీలో ఎంపిక అయింది. జీవీఎంసీ బెస్ట్ పర్ఫార్మింగ్ మున్సిపల్ కార్పోరేషన్ గా ఎంపికయింది. బెస్ట్ హౌస్ కన్ స్ట్రక్షన్ కేటగిరీలో జిల్లా నుంచి జీవీఎంసీ పరిధిలో గాజువాక 50 వ వార్డు లో నివసించే సత్రబోయిన దుర్గ ఎంపికైనారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 30.75 లక్షల ఇళ్ళస్థలాల పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 68,677 ఎకరాల భూమి సేకరించి పంపిణీ చేస్తున్నామని, 16,098 ఈడబ్ల్యూఎస్ హౌసింగ్ కాలనీలను అభివృద్ధి నిర్మిస్తున్నామని తెలిపారు. రూ. 1400 కోట్లతో ఈ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. పిఎంఏవై (అర్బన్) కింద 20.21 లక్షల ఇళ్ళను రాష్ట్రానికి కేటాయించారని అన్నారు. విశాఖపట్నం నుంచి జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్, జీవీఎంసీ కమీషనర్ జి.సృజన, అవార్డు గ్రహీత సత్రబోయిన దుర్గ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నుంచి అవార్డు పొందటం జిల్లా కు గర్వకారణమన్నారు. పిఎంఏవై పథకం నుంచి లబ్ధి పొంది, తన పాత పూరి గుడిసె స్థానంలో సొంతంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని గాజువాక కు చెందిన సత్రబోయిన దుర్గ ఆదర్శంగా నిలిచారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమీషనర్ జి.సృజన, హౌసింగ్ పిడి శ్రీనివాస్, యూసిడి పిడి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని నూతన సంవత్సరం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, ఆశీర్వచనం చేస్తున్న టీటీడీ వేదపండితులు.

## చంద్రబాబుది ఎందుకు పనికిరాని విజన్

### వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి: కరోనా వైరస్‌ను ఎదుర్కోవడంలో మన రాష్ట్రం సమర్థంగా పనిచేసిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. “ప్రతిపక్ష నేత చంద్రబాబు చెప్పిన 2020 విధానాల అమలుకు ప్రజలు అధికారం ఇచ్చినా 2018 నాడే 2050కి మారిపోయారు. 70 ఏళ్ల మనిషి 2050 అనడం హాస్యాస్పదం. ఐదేళ్ల తర్వాత అయితే ప్రజలు ప్రశ్నిస్తారని ఇలా విజన్‌లు పెట్టుకున్నారు. చంద్రబాబు దార్శనికత దురదృష్టం అయితే.. వైఎస్ జగన్ దార్శనికత ఒక అదృష్టం. ఎందుకూ పనికిరాని ఒక విజన్ ద్వారా ప్రజలను భ్రమపెట్టారు. ఆ రోజు దివంగత మహానేత వైఎస్సార్‌పై ఫ్యాక్షనిస్టు ముద్ర వేసి ప్రచారం చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంటే ఏమిటో ఆయన

తరువాయి 2లో..

## విఎంఆర్డిఏ భూములు అన్యాక్రాంతం కాకుండా చేంజ్ డిటెక్షన్

సాఫ్ట్‌వేర్-పైలట్ ప్రాజెక్ట్ ను ప్రారంభించిన గౌరవ రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి

- విఎంఆర్డిఏ పరిధిలో గల అక్రమ లేఔట్ / బిల్డింగ్స్ గుర్తించే విధంగా సాఫ్ట్‌వేర్ తయారీ!!

- మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు, ఐఏఎస్



వి.ఎం.ఆర్.డి.ఏ : విఎంఆర్డిఏ చేపట్టిన ల్యాండ్ మానిటరింగ్ ప్రాజెక్ట్ 'చేంజ్ డిటెక్షన్ సాఫ్ట్వేర్' ను విఎంఆర్డిఏ కార్యాలయంలో ప్రారంభించిన గౌరవ రాజ్యసభ సభ్యులు వి .విజయసాయి రెడ్డి చేంజ్ డిటెక్షన్ సాఫ్ట్వేర్ యొక్క పని తీరుని క్లుప్తంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపగ్రహ ఛాయా చిత్రాల సహాయంతో ఆక్రమణలు గుర్తించే 'చేంజ్ డిటెక్షన్ సాఫ్ట్ వేర్' ఇఎస్ఆర్ బృందం సహాయం తో ఈ జిఐఎస్ ఆధారిత సాఫ్ట్వేర్ ను తాయారు చేసినట్టు మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు తెలిపారు.

విశాఖపట్నం, విజయనగరం జిల్లాలో విఎంఆర్డిఏ కు చెందిన 10,158 ఎకరాల ప్రభుత్వ భూములను ఉన్నాయని, ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా మరియు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించుకొనే దిశగా అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే దిశగా ఈ జిఐఎస్ ఆధారిత 'చేంజ్ డిటెక్షన్ సాఫ్ట్‌వేర్ ' తాయారు చేసినట్టు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా డిజిపిఎస్ సర్వే జరిపించి, పరదేశిపాలెం మరయు మడుర వాడ కలిపి 228 ఎకరాల విఎంఆర్డిఏ భూమిని ఇప్పటికి ఈసాఫ్ట్వేర్ కి అనువర్తనం చేసి ఈ పైలట్ ప్రాజెక్ట్ ను ప్రారంభించినారు. రెండు నెలలు కాలపరిమితి గల ఈ పైలట్ ప్రాజెక్ట్ లో లోటుపాటులను సరిదిద్దుకొని తరవాత మార్చ్ 31 నాటినుంచి పూర్తి విఎంఆర్డిఏ ల్యాండ్ బ్యాంకు కూడా ఈ సాఫ్ట్వేర్ తో అనుసందనించడం జరుగు తుందని తెలిపారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఎక్కడైనా సంస్థకు చెందిన భూములు ఆక్రమణలకు గురైన వెంటనే హెచ్చరిక సంకేతాలు ఎస్ఎంఎస్ ద్వారా లేదా ఈమెయిలు ద్వార ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందు తుందని, తద్వారా తక్షణం చర్యలు తీసుకొనే వెసులుబాటు ఉంటుందని తెలిపారు.

అక్రమ లే-అవుట్ల గుర్తింపులో కూడా ఈ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ మనజిర్ జీలని సామూన్,కార్యదర్శి గణేష్ కుమార్, ఎస్టేట్ ఆఫీసర్ లక్ష్మణ మూర్తి, మనీషా త్రిపాటి, కాన్ఫరెన్స్ ద్వారా ఇఎస్ఆర్ఐ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 5వ తేదీ వరకు అమ్మఒడిలో మార్పులు.. చేర్పులు



విజయవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు ఈ నెల అయిదవ తేదీ వరకు అమ్మఒడిలో మార్పులు చేర్పులకు అవకాశం ఉన్నట్లు విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అమ్మఒడి మార్పులు, చేర్పులకు 5వ తేదీ వరకు గడువు పొడగిస్తున్నామన్నారు. జనవరి 9న అమ్మఒడి రెండవ విడత కార్యక్రమానికి సిద్ధమవుతున్నామని, అర్హులందరికి మరో అవకాశం ఇస్తున్నామన్నారు. 6వ తేదీన అమ్మఒడి అర్హుల జాబితా ప్రకటిస్తామన్నారు. పారిశుధ్ధ్య కార్మికులకి అమ్మఒడి ఇవ్వడం లేదంటూ ఎల్లో మీడియా పత్రికలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్మికులందరికి అమ్మ ఒడి ఇస్తామని, గతేడాది 43 లక్షల మంది తల్లుల ఖాతాలకు అమ్మఒడిని అందించామని తెలిపారు. గతేడాది అమ్మఒడి కోసం 6450 కోట్లు ఖర్చు చేశామని, సడలించిన నిబంధనలతో ఈ సారి లబ్ధిదారుల సంఖ్య పెరుగుతుందని చెప్పారు. కోవిడ్ కారణంగా ఈ సారి 75 శాతం అటెండెన్స్ నిబంధన తొలగించామని, గతేడాది అమ్మఒడి అందిన అందరూ రెండవ విడతకి అర్హులేనని చెప్పారు. గతంలో గ్రామీణ స్థాయిలో 5 వేలు నెలసరి ఆదాయం ఉన్నవారే అర్హులు కాగా ఈ సారి 10

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో అందరూ శాంతి- సౌఖ్యాలు, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల కలలు, ఆశయాలు నెరవేరేలా వారికి శక్తిని అందించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ మేరకు సీఎం జగన్ ట్వీట్ చేశారు. కేక్ కట్ చేసిన సీఎం జగన్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సీఎం క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ కేక్ కట్ చేసి, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, మేకపాటి గౌతంరెడ్డి, ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏపీ వ్యాప్తంగా కోవిడ్ వ్యాక్సిన్ డ్రై రన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నేడు 13 జిల్లాల్లో కోవిడ్ వ్యాక్సిన్ డ్రై రన్ నిర్వహణకు రంగం సిద్ధం చేశారు. ప్రతి జిల్లాలోని మూడు ఆస్పత్రుల్లో డ్రై రన్‌కు అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రతి జిల్లాలో ప్రభుత్వాస్పత్రి, ప్రైవేట్ ఆస్పత్రి, అర్బన్/రూరల్ పీహెచ్‌సీలో డ్రై రన్ నిర్వహించనున్నారు. ఇప్పటికే గత నెల 28న కృష్ణా జిల్లాలోని ఐదు ఆస్పత్రుల్లో డ్రై రన్ విజయవంతం అయిన సంగతి తెలిసిందే.

డ్రై రన్ అంటే?

నామమాత్ర పు(డమ్మీ) కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియను డ్రై రన్‌గా వ్యవహరిస్తారు. ఇదొక మాక్ డ్రిల్

తరువాయి 2లో..




# తూర్పు నియోజక పరిధిలో పట్టాల పంపిణీ కార్యక్రమం



విశాఖపట్నం :- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పదకమైన ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం విశాఖ తూర్పు నియోజక వర్గంలోని ఎం.వి.పి. కాలనీ ఎ. ఎస్. రాజా కాలేజి గ్రౌండ్స్ లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రాజ్యసభ్యులు విజయసాయి రెడ్డి, లోకసభ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, రాష్ట్ర పర్యాటక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్వర్యంలలో జరిగింది. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి విజయసాయి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చాలామందికి ఇల్లు లేని పరిస్థితి గమనించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వసతులతో ఇళ్లు కట్టించి, ఇళ్ల పట్టాలిస్తున్నారన్నారన్నారు. తూర్పు నియోజకవర్గంలో ఇరవై వేల తొమ్మిదివందల ఏడు ఇళ్ల పట్టాలు, మూడు వేల మూడు వందల ముప్పై టిడ్కో ఇళ్ళు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎవరూ ఇళ్ళు లేకుండా ఉండకూడదనే ఉద్యేశంతో ముఖ్యమంత్రి ఇటువంటి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో భాగంగా పేదవాడి సొంతింటి కల ముఖ్యమంత్రి నెరవేర్చారని అన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖలో అన్ని నియోజకవర్గాల్లో కన్నా ఒక్క తూర్పులోనే 500కోట్ల విలువ చేసే ఇళ్ల స్థలాలు ఇచ్చారని అన్నారు. తూర్పు నియోజక వర్గ అభివృద్ధికి ప్రభుత్వం 900కోట్ల రూపాయలు కేటాయించిందని తద్వారా 22 కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు. అర్హులై ఉండి ఇళ్ల పట్టాలు రానివారు నిరాశ పడవద్దని అటువంటి వారికి కూడా మరలా వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లో ఇళ్ల స్థలాలు వచ్చేలా అధికారులు చర్యలు చేపడతారని అన్నారు. విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్రంలో ఇండ్లు లేని వారికి ముప్పై లక్షలకు పైగా లబ్దిదారులకు పట్టాలు అందించే బృహత్కార్యము చేపట్టారని అందులో భాగంగానే తూర్పు నియోజక వర్గంలో సుమారు ముప్పై మూడువేల మందికి పైగా లబ్దిదారులకు ఇండ్లు నిర్మించి ప్రభుత్వం ఇవ్వబోతుందని, అందుకు మనం ముఖ్యమంత్రికి ఎంతో ఋణపడియున్నామన్నారు.

విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త విజయనిర్మల మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో 33,226 మందికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు.విశాఖకు పరిపాలన రాజధాని త్వరలోనే వస్తుందన్నారు. జిల్లా కలక్టరు వి. వినయ్ చంద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయం మేరకు ఇల్లు లేని కుటుంబాలకు విశాఖ నగర పరిధిలో ఖరీదైన స్థలాలలో ఇళ్ళు నిర్మించి అందజేయ బోతున్నామని, వాటిని లబ్ది దారులు సక్రమంగా సద్వినియోగం చేసుకొని వారసత్వ సంపదగా తరువాత తరంవారికి అందించాలే తప్ప, ఆస్తులను దుర్వినియోగం చేయకూడదని లబ్దిదారులకు హితవు పలికారు. జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన మాట్లాడుతూ నగరపరిధిలో సుమారు రెండు లక్షల పైన లబ్దిదారులకు ఇండ్లు కట్టుకునేందుకు గాను పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుతం కేటాయించిన స్థలాలకు హామీలేఖను అందిస్తున్నామని, న్యాయపరమైన సమస్యలు తొలగిన వెంటనే లబ్దిదారులకు స్థలాలు స్వయంగా అప్పజెప్పడం జరుగుతుందని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి సూచించినట్లు మూడు పద్దతిలలో ఒక పద్దతిని లబ్దిదారులు ఎంపిక చేసుకున్న పద్దతిలో ఇల్లు నిర్మించి అందజేస్తామని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ రంగంలో అవార్డులకు విశాఖ నగర పాలక సంస్థను, నగరానికి చెందినా లబ్దిదారునిని ఎంపిక చేయడం జరిగిందని, ఇది కేవలం పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక నిబద్దతో చేయడంవలన సాధ్యమయ్యిందని అందుకు మనం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వానికి ఋణపడియున్నామన్నారు.



ఇంకనూ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుతో పాటు పాయకరావు పేట శాసన

సభ్యులు గొల్ల బాబురావు, నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్, పి.డి.(యు.సి.డి.) వై. శ్రీనివాసరావు, రెండవ జోనల్ కమిషనర్ శ్రీనివాసరావు, రెండవ జోన్ యు.సి.డి. విభాగపు సిబ్బంది, వార్డు కార్యదర్శులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ వార్డుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యత వల్ల నే పేదలు అన్యాయమై పోతున్నారు

**17వ వార్డు మాజీ కౌన్సిలర్ గవిరెడ్డి స్వామి నాయుడు ఆవేదన**



నర్సీపట్నం : నిరక్షరాస్యత వలనే పేదలు అన్యాయానికి గురవుతున్నారని మున్సిపాలిటీలోని 17వ వార్డు మాజీ కౌన్సిలర్ గవిరెడ్డి స్వామి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. బలిఘట్టం లోని ఎటువంటి ఆధారం లేకుండా కేవలం పాకల వేసుకొని ఇబ్బందులకు గురి అవుతున్న సుమారు 20 మందిని నర్సీపట్నం ఎమ్మెల్యే వద్దకు తీసుకొని వచ్చి వినతిపత్రాన్ని సమర్పించారు. వీరి వద్ద చాలా మందికి ఆధార్ కార్డులు లేవు. వీరందరికీ నివసించేందుకు గృహాలు లేవు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వీరందరికీ సచివాలయంలో దరఖాస్తు చేయించాలని..... 90 రోజుల్లో వీరందరికీ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు, ఇంటి స్థలం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులకు ఇల్లు రాకుండా ఉండకూడదని ఆయన అన్నారు. ప్రత్యేకించి పేదలను తీసుకువచ్చి వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తున్న స్వామి నాయుడు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు వాలంటీర్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 28 లోగా పింఛనుదారులు లైఫ్ సర్టిఫికేటులు సమర్పించాలి

**జిల్లా ఖజానాశాఖ ఉపసంచాలకులు ఆర్.వి.కామేశ్వర రావు**

శ్రీకాకుళం, :రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు మరియు ఇతర : రాష్ట్రాల పించనుదారులు వారి లైఫ్ సర్టిఫికేట్లను (వార్షిక జీవన ధృవీకరణ పత్రాలను) జనవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 28 లోగా సమర్పించవలసినదిగా జిల్లా ఖజానా శాఖ ఉపసంచాలకులు ఆర్.వి.కామేశ్వర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు జీవనపత్రాలను సి.ఎఫ్.ఎం.ఎస్. ఇ.ఎస్.ఎస్. ద్వారా కాని వ్యక్తిగతంగా కాని సంబంధిత ఉప ఖజానాలో కాని, జిల్లా ఖజానాలో కాని సమర్పించ వలసి వుంటుందని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా సమర్పించుటకు అవకాశం లేని వారు అనగా బయోమెట్రిక్ పడనివారు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, నిర్దేశిత నమూనా పత్రంలో జీవన ధృవపత్రాన్ని సంబంధిత ఉప ఖజానా కార్యాలయానికి సమర్పించవలసినదిగా ఆ ప్రకటనలో కోరినారు. ఈ ప్రక్రియలో మొదటి ధృవపత్రాన్ని ఆన్ లైన్ ద్వారా జిల్లా ఖజానాధికారి కార్యాలయంలో ఇంటాక్ కన్వీనర్ కె.వి.జె.రాధాప్రసాద్ సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానాశాఖ ఉపసంచాలకులు ఆర్.వి.కామేశ్వరరావు, సహాయ ఖజానాధికారి ఎ.తవిటన్న, ఉప ఖజానాధికారి ఎం.తులసీరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# లెక్కల శ్రీనివాసరావు అడుగుజాడల్లో నడవాలి

**- ఉపాధ్యాయులకు డీఈవో లింగేశ్వర రెడ్డి ప్రత్యేక సూచన - ఘనంగా పెద్ద బొడ్డేపల్లి లో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావు పదవీ విరమణ**



నర్సీపట్నం : అంకితభావంతో పని చేయడంలోనూ అనుకున్నది సాధించడం లోనూ పెద్ద బొడ్డేపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లెక్కల శ్రీనివాసరావు ఆదర్శప్రాయుడని డీఈవో లింగేశ్వర రెడ్డి కొనియాడారు. గురువారం పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుని పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ........... సొంత ఇంటి కంటే పాఠశాల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తిగా లెక్కల శ్రీనివాసరావు గుర్తింపు పొందారన్నారు. ఇటీవల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ప్రత్యేకంగా జిల్లా అధికారులు ఇతని పేరును ప్రస్తావించేంతగా తనయొక్క పనితనాన్ని అందరికీ పరిచయం చేయడం గొప్ప అదృష్టం అన్నారు. ఉదయం 5:00 నుండి పాఠశాల పై దృష్టి సారించడం..... సాయంత్రం 8 గంటల వరకు పాఠశాల వద్ద ఉండి పని చేయించడం ఆదర్శం అన్నారు. పక్కనున్న ప్రైవేటు భవనాలను అద్దెకు తీసుకొని పిల్లలను చదివించడం గొప్పతనం అన్నారు. భవనాలు సరిపోలేదని ముఖ్యమంత్రి పేషీ కి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించుకోవడం నిజంగా ఆయనకే దక్కిందన్నారు. సుమారు మూడు గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో కె.కోటపాడు, కోటవురట్ల, తదితర ప్రాంతాల నుండి అభిమానులు ఉపాధ్యాయులు లు పి ఆర్ టి యు అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు, పాఠశాల కమిటీ చైర్మన్, అధిక సంఖ్యలో హాజరయ్యారు.పూర్వపు విద్యార్థులు ప్రత్యేకంగా పాఠశాలకు చేసిన కృషిని గుర్తు చేశారు. అనుకున్నట్లుగానే పాఠశాలను పదవీవిరమణ రోజుకి పూర్తిచేయడం ఆనందదాయకం గా ఉందని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు ప్రముఖులు ఆయన్ను కొనియాడిన విధానం చూసి సభ నివ్వెరపోయింది.

మొదటి పేజీ తరువాయి

# చంద్రబాబుది ఎందుకు పనికిరాని విజన్

ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలకు తెలిసింది. ఆ తర్వాత వైఎస్ జగన్ విషయంలోనూ అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టారు. 2019 తీర్పు చూస్తే విశ్వనీయతకు పట్టం కట్టి వారి అబద్దాలను ప్రజలు తిప్పికొట్టారు. ఈ ఏడాదిన్నరలో కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులు వచ్చినా.. సంక్షేమాలు అమలు చేశారు. అదే చంద్రబాబు అయితే అధికారికంగా చేతులెత్తేసే వారు. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిన సమయంలో దాన్ని నిలబెట్టేందుకు వైఎస్ జగన్ విశేష కృషి చేశారు. ఇంత పెద్ద సంఖ్యలో ఇళ్ల పట్టాలు ఇచ్చిన తీరు దేశంలో ఎప్పుడూ లేదు. యజ్ఞం జరుగుతుంటే రాక్షసులు చెడగొట్టే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఈ యజ్ఞం ద్వారా నిజమైన మహిళా సాధికారతకు దారి తీసింది. ఇలాంటిది చంద్రబాబు ఎందుకు చేయలేదు..? ఆయన ఆలోచన ధోరణి వేరు. అధికారం తన చేతిలో కానీ, పార్టీ చేతిలో కాకుండా క్షేత్ర స్థాయికి తీసుకెళ్లిన ఘనత వైఎస్ జగన్‌ది. ప్రజలు అన్నీ చూస్తున్నారు. ఎవరిని నమ్ముకుంటే తమ జీవితాలు బాగుపడతాయో వారికి తెలుసు. పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తున్నాం. పోర్టులు వస్తున్నాయి. మూడు ప్రాంతాల భావోద్వేగాలను పరిగణలోకి తీసుకుని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని'' సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## 5వ తేదీ వరకు అమ్మఒడిలో మార్పులు.. చేర్పులు

వేల రూపాయలకు పెంచామని, పట్టణ ప్రాంతాలలో లబ్దిదారుల నెలసరి ఆదాయం రూ. 6250 నుంచి 12 వేల రూపాయిలకి పెంచామన్నారు. గత సంవత్సరం నెలకి 200 యూనిట్లు విద్యుత్ వాడేవారు అర్హులు కాగా.. ఈ సారి 300 యూనిట్లకు పెంచామని చెప్పారు. ఈ సడలించిన నిబంధనలతో అమ్మఒడి రెండవ విడత లబ్దిదారులు తప్పనిసరిగా పెరుగుతారని, వాస్తవాలు వక్రీకరించేలా పచ్చ పత్రికలు తప్పుడు వార్తలు ప్రచురిస్తున్నాయని, అర్హులైనని ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా నెల్లూరులో రెండవ విడత అమ్మఒడి కార్యక్రమం కూడా చేపట్టాలని భావిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## నేడు ఏపీవ్యాప్తంగా కోవిడ్ వ్యాక్సిన్ డ్రై రన్

లాంటిదే. టీకా పంపిణీకి అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేయడం, లోపాలను గుర్తించే ప్రయత్నంలో భాగంగానే ఈ డ్రై రన్ నిర్వహిస్తున్నారు. ఇందులో డమ్మీ వ్యాక్సిన్ ఇస్తారు.



*పితాని దిబ్బ ప్రాంతంలో ఉన్న దమ్ము వారి వీది నందు బిక్షాటన చేస్తూ జీవించే లక్ష్మి అనే మహిళ మరణించడం తో స్థానికులు సన్యాసి రావు ,దుర్గా రావు , సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, కార్పొరేటర్ వాన పల్లి రవికుమార్ కి సమాచారం ఇచ్చారు. దానికి స్పందించిన రవికుమార్ ఆమె కు పోలీస్ వారి విచారణ అనంతరం అంతిమ సంస్కారాలు నిర్వహించారు...స్థానికులు రవికుమార్ చేస్తున్న ఈ సేవకు కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మి కుమారి,వాలెంటేర్ రాధ పాల్గొన్నారు.*

# 'రామతీర్థం విగ్రహం ధ్వంసం వెనుక చంద్రబాబు పాత్ర'




విశాఖపట్నం : పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం ఆలయంలోని కోదండ రాముడి విగ్రహం ధ్వంసం వెనుక టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాత్ర ఉందని వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఆరోపించారు. రామతీర్థంలోని రాముని విగ్రహం ధ్వంసం వెనుక కుట్ర దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. అందులో చంద్రబాబు నాయుడు పాత్ర ఖచ్చితంగా ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. ఆ రోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో ప్రజల దృష్టి మరల్చేందుకే టీడీపీ నాయకులు ఈ కుట్ర పన్నారని విజయసాయి రెడ్డి ఆరోపించారు కాగా విజయనగరం జిల్లా రామతీర్థంలోని కోదండరామాలయంపై దుండగుల దాడి కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. అర్ధరాత్రి ఆలయంలో ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తులు శ్రీరాముని విగ్రహాన్ని ధ్వంసం చేశారు. అయితే శ్రీరాముని విగ్రహానికి సంబంధించిన శిరస్సు భాగాన్ని ఆలయంలోని రామకొలనులో గుర్తించారు. అనంతరం జై శ్రీరాం నినాదాల మధ్య శిరస్సును ఆలయానికి చేర్చారు. చినజీయర్ స్వామి ఆశ్రమం ప్రతినిధులతో శిరస్సు పునఃప్రతిష్టకు ఏర్పాట్లు చేస్తున్నారు.

మరోవైపు శ్రీరాముడి విగ్రహ ధ్వంసంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

దేవుడి విగ్రహాలు ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

# ప్రగడను కలిసిన టిడిపి నాయకులు మేరుగు బాపునాయుడు



అచ్యుతాపురం : పూడిమడక తెలుగుదేశం పార్టీ నాయకులు , మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు శుక్రవారం యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జ్ ప్రగడ నాగేశ్వరరావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో...

టిడిపి నాయకులు పొన్నమళ్ల కొండబాబు , మేరుగు వెంకటరావు , తెడ్డు సూర్యారావు , లక్ష్మణ , చోడిపల్లి యర్రయ్యతాత , పోలరాజు , మహేష్ , దేముడు , బంగారయ్య తదితరులు ఉన్నారు .

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### క్రీడా స్ఫూర్తితో రానిస్తే విజయం మీ సొంతం - సనపల.వరప్రసాద్



మాధవధార : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని,క్రీడా స్ఫూర్తితో రానిస్తే విజయం మీ సొంతమని స్థానిక 50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సనపల వరప్రసాద్ అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక మురళీనగర్ సెక్టార్-5 లో గల భయ్యా బాక్సింగ్ క్లబ్ మరియు ఎస్-స్టార్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రీడాకారులకు వరప్రసాద్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ షర్ట్స్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్జున్ అవార్డ్ గ్రహీత జయరాం,సీనియర్ క్రికెట్ ఆటగాళ్లు రామన్ సుబ్బారావు,రైల్వే యూనియన్ లీడర్ పప్పల.రామ్మోహన్ రావు విచ్చేసి క్రీడాకారులకు స్పోర్ట్స్ షర్ట్స్ పంపిణి చేసారు.

ఈ సందర్భంగా సనపల.వరప్రసాద్ కు సాలువ తో సత్కరించి సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ సొదా,పప్పల.వరాహ నరసింహం, సీనియర్ బాక్సర్ పప్పల.గౌరి శంకర్,పప్పల. అమరనాథ్, గోపాల్,సనపల.రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగులకు సేవ చేయడంలో ఆత్మ సంతృప్తి ఉంది

### బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం : మానసిక దివ్యాంగులకు సేవ చేయడంలో ఎంతో ఆత్మ సంతృప్తి ఉందని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసి నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన నూతన సంవత్సర పర్వ దినాన్ని పురస్కరించుకొని కొండ కర్ల ఇచ్చా ఫౌండేషన్ మానసిక దివ్యాంగులకు తన వంతు సాయంగా రూ. 50 వేలు నగదు వ్యవస్థాపకరాలు మధు తుగ్నైట్ కు అందజేశారు.

ఈ సందర్భంగా బిజెపి నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానసిక దివ్యాం గుల పట్ల ఆప్యాయత చూపించా లన్నారు. తమకు ఉన్నంతలో సాటివారికి సహాయం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు గొంతిన భక్త సాయిరాం, రాజాన రాజు, మేరుగు కాసుబాబు , పీలా శ్రీను తదితరులు ఉన్నారు.

# ఉత్సాహంగా ముగ్గులు పోటీలు

### ఆకట్టుకున్న ..రంగవల్లికలు..



విశాఖపట్నం : విశాఖ, వన్టౌన్, శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో.. వివేకానంద జయంతోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.. ఉత్సవాల్లో భాగంగా.. శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు యువతులు బాలికలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. హుషారుగా రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ రంగవల్లికలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విజేతలకు ఈ నెల 12న బహుమతులు అందజేయడం జరుగుతుందని సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు తెలిపారు. అనంతరం రాత్రి ఘనంగా అన్నదానం నిర్వహించారు. కార్మికులు, నిరుపేద కుటుంబాలు వివేకానందుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# భవన నిర్మాణ కార్మికులకు ప్రోత్సహించిన ఎమ్మెల్యే



కార్మికులతో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం : లే అవుట్లను సిద్ధం చేసే విషయంలో కార్మికుల కృషి అభినందనీయమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గురువారం వారు ఎమ్మెల్యేలు కలిసి తమ సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లోనే లే అవుట్ యొక్క రూపురేఖలు మారుస్తూ , అవసరం అనుకున్న టైంకి కరెక్ట్ గా లేఅవుట్లు సిద్ధం చేయడంలో మీ శ్రమ ఎనలేనిదని కార్మికులను ప్రోత్సాహ పరిచారు. కాసేపు వారితో ముచ్చటించారు. కాంట్రాక్టర్ రాధాకృష్ణ వీరికి సహకరిస్తున్న తీరును చూసి ఆయనను ఎమ్మెల్యే అభినందించారు. ఇప్పటివరకు నర్సీపట్నంలో అనేక లేఅవుట్ లు సిద్ధం చేసే విషయంలో రాధాకృష్ణ ప్రత్యేక చొరవ చూపించారు.

ఇటీవల రాష్ట్ర మంత్రి హాజరైన సభ వద్ద.... ఇంటి నిర్మాణం విషయం లోనూ....

వేదికను తయారు చేసే విషయం లోనూ... లేఅవుట్లను సిద్ధం చేసే విషయం లోనూ ప్రత్యేక శ్రద్ధ చూపించడంతో సభ సక్సెస్ అయినట్లు ఎమ్మెల్యే ముందుగానే ఊహించానని అన్నారు. ఈ విధంగా అన్ని వర్గాల ప్రజలను ఎమ్మెల్యే కలుపుకుంటూ వెళ్లిపోవడం పట్ల ఎమ్మెల్యే ఎక్కడికి వెళ్ళినా ప్రతి ఒక్కరితోనూ సెల్ఫీ దిగేందుకు అవకాశం ఇవ్వడంతో ఎమ్మెల్యే కు మరింత క్రేజ్ ప్రజల్లో పెరుగుతుంది అనడంలో ఎటువంటి అనుమానం లేదు. ఈ కార్యక్రమంలో సుబ్బా రాయుడు పాలెం శ్రీను, బలిఘట్టం సుర్ల నాయుడు చీటీలు రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను సహకరిస్తూ శుభాకాంక్షలు చెప్పిన

# అధికారులు, నాయకులు, కార్యకర్తలు



ఎమ్మెల్యేకు జ్ఞాపికను ఇచ్చి సత్కరిస్తున్న వైసీపీ నాయకులు వికాస్ సతీష్, డాక్టర్ నలిని ప్రసాద్ పట్టణ పోలీసులు.

నర్సీపట్నం : పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణ ప్రముఖులకు అధికార, ప్రతిపక్ష నాయకులకు.... అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు ప్రత్యేకంగా పుష్పగుచ్ఛాలు తెచ్చి, పుస్తకాలు తెచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సీపట్నం శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ కు గజమాలతో అభిమానులు సత్కరించారు. డివిజన్ స్థాయి అధికారులతో పాటు పట్టణ పోలీసులు, రూరల్ పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది తో నర్సీపట్నం లోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం కిటకిటలాడింది. తగు జాగ్రత్తలు తీసుకుంటూనే నూతన సంవత్సర వేడుకలను జరిపించారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తన నివాసం వద్ద శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారందరికీ అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. దీంతో వచ్చిన వారంతా ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.., నూతన సంవత్సరాన్ని, నూతన ఒరవడిని ఆస్వాదిస్తూ తిరిగి వెళ్లారు.



ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న డిఎల్‌పిఓ ఆర్. శిరీషరాణి

## ఆటో డ్రైవర్లు బాధ్యతగా మెలగాలి

### నాతవరం ఎస్సై రమేష్



ఎస్సైను సన్మానిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

నాతవరం : ఆటో డ్రైవర్లు బాధ్యతగా వాహనాలను నడపాలని నాతవరం ఎస్సై జె.రమేష్ అన్నారు. తాండవ జంక్షన్‌లో నిర్వహించిన సిద్ధి వినాయక ఆటో యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఆటో నడిపే వ్యక్తి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనం రికార్డులు ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు తమను సంప్రదించి బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం ఎస్సైను ఆటో యూనియన్ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వాసుపల్లి తాతీయ్యలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అబ్బారావు, వైసిపి నాయకులు చిట్టిబాబు, సంఘం కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

# ‘విశాఖ సాహితి’ స్వర్ణోత్సవం

విశాఖపట్నం : సుందర సముద్రతీరంలో ఎందరో సాహితీవేత్తలకు నెలవైన - విశాఖపట్టణంలో 1971, ఏప్రియల్ 4 వ తేదీన శ్రీయుత అంగర వెంకట కృష్ణారావుగారి ‘మానస పుత్రిక’ గా “విశాఖ సాహితి” ఆవిర్భవించింది. ఆరోజు తెలుగు సంవత్సరాది కూడా కావడం విశేషం. ఈ సంవత్సరం అనగా తేదీ 04.04.2021 నాటికి విశాఖ సాహితి 50 సంవత్సరాలు పూర్తిచేసుకొని, స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకోవడానికి సమాయత్తమౌతోంది. ఈ బృహత్ కార్యక్రమ నిర్వహణలో సాహిత్యాభిమానుల, సహృదయుల, అందరి హార్దిక, ఆర్థిక సహకారాలు విశాఖ సాహితి ఆహ్వానిస్తున్నది.

విశాఖ సాహితి, ఈ సందర్భంగా ‘స్వర్ణోత్సవ ప్రత్యేక సంచిక ‘ ప్రచురణకి సంకల్పించింది. సాహిత్యప్రియులందరూ, ఈ స్వర్ణోత్సవాలలో పాల్గొనాలని, విశాఖ సాహితితో తమకు గల అనుభూతులను, జ్ఞాపకాలనూ సంక్షిప్తంగా వ్రాసి, తేదీ 15.03.2021 లోగా visakhasahithi50 @gmail.com కి పంపాలని కోరుతున్నాము.

50 ఏళ్ళ విశాఖ సాహితి ప్రస్థానం - సంక్షిప్తంగా

ఏ సిద్ధాంతానికీ కట్టుబడకుండా, ఉత్తమ మానవతా విలువలతో ఉత్తమ సాహితీ శిల్పంతో కూడిన రచనలు చేసే రచయితలతో “విశాఖ సాహితి” దినదినప్రవర్ధమానమవుతూ ఉంది. రచయిత తన భావాలను ధైర్యంగా వ్యక్తపరుచుకునే అవకాశం కలిగించే సంస్థ ఇది.

కళాప్రపూర్ణ గణపతిరాజు అచ్యుతరామరాజు గౌరవాధ్యక్షులుగా, ప్రసిద్ధ నవలాకారులు శ్రీ ఘండికోట బ్రహ్మాజీరావు గారు అధ్యక్షులుగా, కథకులు శ్రీ మల్లాప్రగడ రామారావు గారు కార్యదర్శిగా రూపుదిద్దుకున్న విశాఖ సాహితికి ‘వాక్యం రసాత్మకం కావ్యం’ అనే రమణీయమైన సూక్తితో సుప్రసిద్ధ చిత్రకారులు బాపుగారు అర్థవంతమైన లోగో చిత్రించి ఇచ్చారు. సినీరంగ ప్రసిధ్ధులైన గొల్లపూడి మారుతీరావు గారు, శ్రీ కాశీ విశ్వనాథ్ గారు విశాఖ సాహితిలో రూపొందినవారే. 1977 నుండి కళాప్రపూర్ణ గణపతిరాజు అచ్యుతరామరాజు గారు అధ్యక్షులుగా, సుప్రసిద్ధ కథకులు ద్విభాష్యం రాజేశ్వర రావు గారు, భరాగో, కొసనా, ఏ.యస్వీ.రమణారావు, జంపన కుమారవర్మ, కావిలిపాటి నారాయణరావు, భమిడిపాటి సుబ్బారావు మొదలైన వారు కార్యదర్శులుగా కృషిచేసారు. ప్రస్తుతం విశాఖ సాహితి అధ్యక్షులు - ఆచార్య కోలవెన్ను మలయవాసిని, కార్యదర్శి - ఘండికోట విశ్వనాథం.

విశాఖ సాహితి నిర్వహించిన విశిష్ఠ కార్యక్రమాలలో కొన్ని:

1. సాహిత్యోత్సవాలు - మూడురోజులు 2. మహిళా రచయిత్రుల సమ్మేళనం 3.శ్రీ చాసో సప్తతి 4. శ్రీ ఆరుద్ర షష్టిపూర్తి 5. ఆంధ్ర విశ్వకళాపరిషత్ తో సం యుక్త ఆధ్వర్యంలో 3 రోజులపాటు మహిళా శతావధానం 6. శ్రీ లలితా పీఠంతో సం యుక్త ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామివారి పుష్కరోత్సవాలు 7. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ సహకారంతో “సింహాచల వైభవము” అనే ప్రామాణిక గ్రంథ ప్రచురణ 8. కేంద్ర సాహిత్య అకాడెమీ సౌజన్యంతో “విశాఖ జిల్లా కథా సాహితి” అనే అంశంపై సదస్సు. 9. శ్రీ లలితాపీఠంవారితో సం యుక్తంగా తొమ్మిది రోజులపాటు ‘మహాభారతోపన్యాసాలు ‘ 10. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ సౌజన్యంతో సంగీతావధానము. 11. మహిళా దినోత్సవ సందర్భంగా విశిష్ఠ మహిళలకు పురస్కారాలు ఇవేకాక వారం వారం సభలు నిర్వహించడం, కథా కచేరీలు, కవితా గోష్ఠులు, పుస్తకావిష్కరణలు - ఆయా కవుల జయంతులు, వర్ధంతులు, శ్రీరామ నవమి, దసరా రోజులలో తొమ్మిది రోజుల ప్రత్యేక ఉపన్యాసాలు, స్వాతంత్ర్య దినోత్సవ, గణతంత్ర దినోత్సవ సందర్భాలలో ప్రత్యేక కార్యక్రమాలు జరపడంతో బాటు విశాఖ సాహితి పౌర గ్రంథాలయ వారోత్సవాలలో, పుస్తక ప్రదర్శన సమయాలలో కూడ ప్రత్యేక సభలు నిర్వహిస్తుంది. కిన్నెర ఆర్ట్స్ ఎసోషియేషన్ - హైదరాబాదు, మధుర భారతి - విజయవాడ వంటి ప్రముఖ దేశీయ సంస్థలు, ‘శ్రీ అన్నమాచార్య ప్రాజెక్ట్ ఆఫ్ నార్త్ అమెరికా’ వంటి ప్రముఖ విదేశీయ సంస్థలు విశాఖకు వచ్చి విశాఖ సాహితితో కలసి సభలు నిర్వహిస్తూ ఉంటాయి.

విశాఖ సాహితి స్వర్ణోత్సవ వేడుకల సమన్వయానికి డా. శాంతి శారదాపూర్ణ గారు (అమెరికా) అంతర్జాతీయ ప్రతినిధిగా, డా. కె. వి.మోహన్ జాతీయ ప్రతినిధిగా వ్యవహరిస్తారు.

## కరోనా వ్యాక్సిన్ పై

# అవగాహన సదస్సు



సమావేశమైన అధికారులు

మాకవరపాలెం : మాకవరపాలెం తాసిల్దార్ కార్యాలయంలో ఎంపిడిఒ అరుణశ్రీ, తహశీల్దార్ రాణీఅమ్మాజి వైద్య అధికారులతో కరోనా వ్యాక్సిన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం గ్రామాలలో ప్రతి రోజు 50 మందికి గాను వేసేందుకు సిద్ధమవుతుందని, ఈ నేపథ్యంలో శుక్రవారం వైద్య అధికారులు రెవెన్యూ అధికారులు మండల పరిషత్ అధికారులు సమావేశమయ్యారు.

# విజయభాను సంపాదకీయం

## నవ శివతాండవం!

'హిమ డమరువు మ్రోగుతున్నది/ ఇలాతలం ఊగుతున్నది/ నవవత్సర మహా శివుని/ నాట్యం కొనసాగుతున్నది/... చిరుగంటలు పలికించెను శివాలయం/ శీత శిలలు కురిపించెను హిమాలయం/ శివుని కేశ పాశమైన ఆకాశం/ శుభగంగా సుధాఝరీ సురాలయం..' అంటూ కొత్త సంవత్సర ఆగమనాన్ని అద్భుతమైనరీతిలో అభివర్ణించాడు మన తెలగాణ మహాకవి దాశరథి. కాల ప్రవాహాన్ని ఊహించుకోవడం కష్టం. తాత్త్విక ధోరణితో నిర్వచించుకొని, గగుర్పాటు పొందవచ్చు. కాల గణనం చేసుకొని కాలక్షేపం చేయవచ్చు. సౌందర్యాత్మకంగా వీక్షించి తన్మయత్వం పొందవచ్చు. అందుకే దాశరథి కాల గమనంలో డమరువు దరువును, శివతాండవ తాడనాలను చూసినట్టే, హేమంతంలో మగువ ధరణి మోమును గాంచాడు. 'మంచు ముసుగు వేసుకొనెను మగువ ధరణి/ మగువ మోము చంద్రాయితమైన తరణి/ తరణిని తరుణిగ మార్చిన హేమంతం/ ధరాతలికి చూపింది నూతన సరణి'.. అంటూ కొత్త మార్గాన్ని వీక్షించాడు.

కాలగమనంలోని ఉత్థాన పతనాలను అర్థం చేసుకోవడం అనుభవంతోనే సాధ్యమవుతుందేమో! గత ఏడాదిని ఎంత కొత్తగా ఆరంభించాం. ఎంత సంరంభంతో ఆహ్వానించుకున్నాం. కానీ ఒక త్రైమాసికం గడిచే కల్లా ధరాతలి తల్లడిల్లిపోయింది. కరోనా మహమ్మారి దశదిశలా పేట్రేగి దేశదేశాలను హడలగొట్టింది. ఇంతకూ కరోనా మేలు చేసిందా కీడునెంచిందా? బెదిరించిందా, బోధించిందా? అదే తేలని సత్యం, అంతుచిక్కని తత్త్వం! ఎట్లనుకుంటే అట్లే అనిపిస్తుందేమో! కరోనా విదిలించిన కడగండ్లను పాత ఏడాదితోనే పరిత్యజిద్దాం. కరోనా బోధించిన జీవన విధానాలను మాత్రం కొత్త ఏడాదిలో మనస్ఫూర్తిగా ఆచరిద్దాం. ఉరుకులూ పరుగుల జీవితాలు వద్దు. కుటుంబాన్ని పట్టించుకునే తీరుబడిలేని ఉద్యోగ వ్యాపారాలు వద్దు. జీవితాన్ని ఆస్వాదిద్దాం. స్వచ్ఛమైన ఆలోచనలతో, జీవనంతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెడదాం.

దశాబ్దాల శిశిరాలను గాంచిన తెలంగాణ స్వపరిపాలనలో ప్రతి ఏటా నవవసంతాలను చవి చూస్తున్నది. శీత శిలలను దాటేసుకొని పోయి శివాలయ చిరుగంటలను వింటున్నది. తెలంగాణ సమాజానికి ప్రతి ఏడాది ఒక నూతన జైత్రయాత్రనే. ఏటేటా ఏనోట విన్నా తీపి కబురులే. రైతులకు వ్యవసాయం పచ్చని పండుగగా మారింది. సింగరేణి కార్మికుల పాలిట లాభాల పారాణిగా పరివర్తన చెందింది. యువతరానికి కొత్త కొలువుల కోలాటం వినిపిస్తున్నది. లక్షలాది ఉద్యోగులకు కొత్త ఏడాది వేతనాల వేడుక కానున్నది. ఈ ఏడాది కొత్త సంవత్సర వేడుకలు బహిరంగంగా, సామూహికంగా జరగకపోవచ్చు. కానీ జనం గుండెల్లో మాత్రం ఆనంద డోలికలు కనిపిస్తున్నాయి. ప్రతి ఇంట అనురాగాల హరివిల్లు దర్శనమిస్తున్నది. అది స్వరాష్ట్రంగా తెలంగాణ సాధించిన విజయం.



అగాపే సంపూర్ణ సువార్త సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో జై భారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు డాక్టర్ బొగ్గు శీను ముఖ్య అతిథిగా హాజరై క్రిస్టియన్ సోదర సోదరీమణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కార్తికేయ రిసార్ట్స్ ఎండి బొడ్డేటి అనురాధ తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టు జడ్జి వ్యాఖ్యలపై మంత్రి కొడాలి నాని స్పందన



కృష్ణా : నందివాడ మండలం జొన్నపాడు గ్రామంలో ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలినాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయయమూర్తి రాకేష్ కుమార్ జడ్జిమెంట్‌లో చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. పదవీ విరమణ చేసి వెళ్లిన న్యాయమూర్తి రాకేష్ కుమార్.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురించి గూగుల్ సెర్చ్ చేస్తే ఏదో వస్తుందని అంటున్నారని, కానీ తను సెర్చ్ చేస్తే ఆయన కుటుంబ నేపథ్యం వస్తోందన్నారు. 2009లో రాజకీయాల్లోకి వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకు, అవతలి వైపు ఎంత బలవంతులు ఉన్నా ఢీ కొట్టే వ్యక్తిగా చూపిస్తుందని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన వ్యక్తిగా గూగుల్‌లో కనపడుతుందన్నారు. "చూసే వాళ్ళు ఏది కావాలంటే అదే గూగుల్లో వస్తుంది. పదవీ విరమణ చేసిన న్యాయమూర్తి గుగూల్ సెర్చ్ చేస్తే ఏదో వచ్చిందని ఆర్డర్ కాపీలో పెట్టాడు. గూగుల్‌లో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ పేరు నొక్కినా అదే వస్తుంది. అయితే తాము వెదికితే మాత్రం సీఎం జగన్ ఎవరి ముందు తలవంచరు. దేశ చరిత్రలో నలభై సంవత్సరాల చరిత్ర గల పార్టీలతో ఆయన ఢీకొట్టినట్లు మాకు కనిపిస్తుంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏ మంచి పనిచేసినా అడ్డం పడాలనే దుర్మార్గులు ఈ రాష్ట్రంలో ఉన్నారు. ఎంతమంది కలిసి అడ్డుపడ్డా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తారు. సీఎం జగన్ రాష్ట్రంలో ప్రజలను, దేవుడిని, దివంగత నేత రాజశేఖరరెడ్డిని నమ్మి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించారు. దేవుడి ఆశీస్సులు తో పాటు మీ ఆశీస్సులతో నిజాయితీగా, అవినీతి లేని పాలన చేస్తున్నారు. దేవుడి ఆశీస్సులు, రాజశేఖరరెడ్డి ఆశీస్సులు ఎప్పుడూ సీఎంకు ఉంటాయి. మీ అందరి దీవెనలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఉండాలి. రాష్ట్రంలోకి చాలామంది వస్తుంటారు, పోతుంటారు. వారి గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదు" అని పేర్కొన్నారు. "సీఎం వైఎస్ జగన్ మీ కోసమే ఉన్నారు. ఇచ్చిన ప్రతి వాగ్ధానం అమలు చేస్తారు" అని ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఆలయాలపై దాడులు దురదృష్టకరం: చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలో దేవాలయాల మీద దాడులు నిత్యకృత్యం అవడం దురదృష్టకరమని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో విఘ్నేశ్వర స్వామి ఆలయంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహం ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రజలకే కాకుండా ఆలయాల్లోని విగ్రహాలకూ ఎలాంటి రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ అలసత్వం వల్లే ఈ దాడులు చోటు చేసుకుంటున్నాయని మండిపడ్డారు. వరుసగా జరుగుతున్న ఇలాంటి దురాగతాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విజయవాడ దుర్గ గుడిలో మాయమైన 3 వెండి సింహాల ప్రతిమలను ఇప్పటివరకు గుర్తించలేదని.. అంతర్వేదిలో రథం తగులబెట్టిన నిందితులను ఇప్పటికీ అరెస్టు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హిందూ ధర్మాలకు, సంప్రదాయాలకు కళ్లెం పడిందని చంద్రబాబు ఆరోపించారు.

## ప్రమాణానికి నేను సిద్ధం.. జగన్ సిద్ధమా?

*తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్*

అమరావతి: విజయనగరం జిల్లా రామతీర్థం ఘటనలో వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణలను తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తిప్పికొట్టారు. విజయసాయి ఆరోపణలన్నీ అవాస్తవాలని చెప్పారు. ఘటన వెనుక తనతో పాటు చంద్రబాబు హస్తముందని నిరూపించగలరా అని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డితో సీఎం జగన్ దొంగ ఆరోపణలు చేయిస్తున్నారన్నారు. ఈ మేరకు లోకేశ్ ట్వీట్ చేశారు.

ఆరోపణలపై ప్రమాణం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని.. దీనికి సీఎం జగన్ సిద్ధమా? అని లోకేశ్ సవాల్ విసిరారు. ప్రమాణానికి సింహాచలం అప్పన్న సన్నిధికి వస్తే తేల్చుకుందామన్నారు. ఎన్నాళ్లీ దొంగ ఆరోపణలు చేస్తారని ఆయన నిలదీశారు. జగన్ పార్టీ, హామీలు, పాలన అన్నీ ఫేక్ అని లోకేశ్ దుయ్యబట్టారు. తనపై దొంగల బ్యాచ్‌తో చేయించే ఆరోపణలు ఫేక్ అనే విషయం పింక్ డైమండ్‌తోనే తేలిందన్నారు.

## సమయం కవి

### పరోపకారం ఇదం పుణ్యం

పరోపకార పుణ్యాయ
పాపాయ పరపీడనం అన్నది ఆర్యోక్తి
నిరంతరం అప్రమత్తతో
మెలగడమే అసలు విజయ రహస్యం
అజాగ్రత్త అపజయానికి సోపానం
పరోపకారమే లక్ష్యంగా బ్రతికే
మానవుడికి అమరత్వం సాధ్యం
రాళ్ళ దెబ్బలు తిన్నా
తియ్యని ఫలాలను అందించే చెట్లు
ఔషధం లాంటి కమ్మని
పాలను ఎల్లెడలా ఇచ్చే గోమాత
పరోపకార తత్వానికి
చక్కని నిదర్శనములు

కవిత రచన:
సి.ప్రతాప్

## పంచాంగం

| మాసం : మార్గశిర ; తిథి : దశమి రా.11.34; అశ్విని పూర్తి; తె.వ.3.55ల 5.41. | శనివారం 02-01-2021 |
|---|---|

**మేషం** :మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చు కుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాలికలు సిద్ధం చేస్తారు.

## పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కధలు



భారత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

### సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# ఎమ్మెల్యే గణబాబు కు శుభాకాంక్షలు తెలిపిన మజ్జి మాలినాయుడు



ములగాడ: పశ్చిమ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే పివిజివిఆర్ నాయుడు (గణబాబు)కు జీవీఎంసీ62వార్డ్ తెదేపా అధ్యక్షుడు,కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం గణబాబు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గణబాబు ను కలిసి ఆయనకు పుష్పగుచ్ఛాన్నిచ్చి శాలువా వేసి సత్కరించి 2021 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మజ్జి మాలినాయుడు వెంట తేదేపా శ్రేణులు పాల్గొన్నారు.



విశాఖ లో శుక్రవారం జీవీఎంసీ 33 వ వార్డు నుంచి దేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి మరియు 33 వార్డు తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థిని విశాఖ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజవారపు అచ్చెన్నాయుడుని భార్య భర్తలు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి గౌరీ పార్వతిల మేమేంటోను అందజేసే, శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



2021 నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్సీ పప్పుల చలపతిరావుని, కొత్తూరు మాజీ ఎంపీటీసీ తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత జల్లురి చంద్రరావు, విశాఖపట్నం జిల్లా మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ప్రముఖ న్యాయవాది జేసీ రామకృష్ణ లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితుల కోసం మాట్లాడారు.



నూతన సంవత్సరం సందర్భంగా విరాట్ పోతులూరి వీరబ్రహ్మం ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో బ్రహ్మంక్యాలెండర్ ఆవిష్కరణ రాష్ట్ర బ్రాహ్మణ ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ గోడి నరసింహాచారి గారు చేతులమీదుగా జరిగింది ఈ కార్యక్రమానికి విశాఖ నగరం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామోజు పెదబాబు, జిల్లా స్వర్ణ కార సంఘం ప్రదాన కార్యదర్శి పక్కి కొండబాబు, విశాఖ నగర స్వర్ణకార సంఘం అధ్యక్షులు ముదపాక రవి... కార్యదర్శి పెదపూడి బ్రహ్మజీ... కోశాధికారి ఈర్ని ప్రకాష్, అలయ కమిటి నాయకులు...పాటొజు ప్రసాద్, ధర్మవరపు వరంబాబు, మరియు స్వర్ణ కారులు పాల్గొన్నారు.

# ప్రగడకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



అచ్యుతాపురం : యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ను శుక్రవారం పూడిమడక టిడిపి నాయకులు, మండల మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి అప్పారావు, మాజీ ఎంపిటీసీ మేరుగు చినరాజులు, వాసుపల్లి అప్పారావు ,ధోని కాసుబాబు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో...

టిడిపి యువ నాయకులు ఉమ్మిడి జగన్ తదితరులు ఉన్నారు.

# పేదలకు చీరలు, బట్టలు పంపిణీ



కొయ్యూరు : కొయ్యూరు మండలం కొత్తపల్లి గ్రామంలో న్యూఇయర్ వేడుకల సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సిపిఐ కొయ్యూరు మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు ఏర్పాటుచేసిన క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పేదలకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాట్టిక సత్యనారాయణ, గ్రామ పెద్దలు సిపిఐ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



జీవీఎంసీ జోన్ 3 లో నూతన సంవత్సర సందర్భంగా జోనల్ సూపరింటెండెంట్ బాబురావుని, గ్రామ వార్డ్ ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా ప్రెసిడెంట్ గణేష్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ పి.వి.కిరణ్ కుమార్, పవన్ కుమార్, శ్యామల రావు తదితరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. జోనల్ సూపరిం టెండెంట్ బాబురావు మాట్లాడుతూ సచివాలయం ల సంక్షేమ పథకాలు పట్ల అవగాహన, గాంధీజీ కలల కన్న గ్రామ స్వరాజ్యం ని నిజం చేస్తూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ వార్డ్ సచివాలయం వ్యవస్థ విజయం అవటంలో కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.



నూతన సంవత్సరం పురస్కరించుకొని ఎన్టీఆర్ భవన్లో 31వ వార్డు తెలుగుదేశం కార్పొరేటర్ అభ్యర్థి దొడ్డి బాపు ఆనంద్, గౌరవనీయులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు క్యాలెండర్లను ముఖ్యఅతిథి పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా వార్డు కార్యకర్తల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొడ్డి బాపు ఆనంద్, వార్డ్ కమిటీకి వార్డు ప్రజలకు మరియు తెలుగుదేశం కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి రామానంద్ (జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ), రాంబాబు(సెక్రెటరీ), సోము నాయుడు (యూత్ ప్రెసిడెంట్) నవీన్, లక్ష్మణ్ రావు, శంకర్ మంగరాజు, నాయుడు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## చోడవరం వైసీపీ కార్యాలయంలో

# ఘనంగా ఆంగ్ల సంవత్సర వేడుకలు

**- ఎమ్మెల్యే ధర్మశ్రీ కి శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులు**

చోడవరం : చోడవరం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆంగ్ల సంవత్సర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.


నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీని అభినందించేందుకు చోడవరం మండలం తో పాటు, రావికమతం, బుచ్చయ్య పేట, రోలుగుంట మండలాల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ (గుర్తింపు) యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయి సూరి బాబు, ఫ్యాక్టరీ అధికారులు, కార్మికులు వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు వచ్చి ఎమ్మెల్యే ధర్మ శ్రీని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో...

వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సింగరావు, శరగడం సిమ్మి నాయుడు, కాండ్రేగుల డేవిడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, శ్రీకాంత్, ఓరుగంటి నెహ్రూ, బొడ్డేడ సూర్యనారాయణ, మల్ల శ్రీనివాసరావు, సూరిశెట్టి నాగ దుర్గ గోవిందా, శరగడం వెంకట సాయి కృష్ణ, బుద్ధ గంగరాజు, తన కళ తాతం నాయుడు , రాపేటి త్రినాథ్, పాము అప్పలనాయుడు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆంగ్ల సంవత్సరాది కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మ శ్రీ, పక్కన స్థానిక నాయకులు డేవిడ్, శరగడం సిమ్మి నాయుడు, ఏడువాక సత్యారావు తదితరులు



ఎమ్మెల్యే ధర్మ శ్రీని సత్కరిస్తున్న గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ (గుర్తింపు) యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయి సూరిబాబు, కార్మికులు

# ఎమ్మెల్యే వాసుపల్లికు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎక్స్ వైసీపీ సిటీ యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : నూతన సంవత్సరం సందర్భంగా.. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు..చఎక్స్ వైసిపి యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కర రావు పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. ఆయన కుటుంబ సభ్యులు, ప్రజలు అందరూ సుఖ శాంతులతో.. ఆనందంగా ఉండాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు..

# పేదల సంక్షేమమే జగనన్న ఆశయం

అచ్యుతాపురం : పేదల సంక్షేమమే జగనన్న ఆశయమని వైసిపి నాయకులు మోటూరు సంజీవ్ అన్నారు. మండలంలో మడుతూరు గ్రామంలో శుక్రవారం నూతనంగా మంజూరైన పెన్షన్ ను వైసిపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు సహాయ సహకారాలుతో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శనివాడ జువ్వాల నాయుడు, తోట వెంకటేష్ , చిన్ని గోవింద్ తదితరులు ఉన్నారు.



### గిరిజన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కు

# పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## గిరిజన ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వాలు పనిచేయాలి

## - మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు : నూతన సంవత్సరం సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వాలు గిరిజన ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా పని చేయాలని రానురాను గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేసే దాంట్లో ప్రభుత్వాలు అధికారులు విఫలమవుతున్నారు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలపై గిరిజనులకు అవగాహన కల్పించవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని గిరిజన ప్రాంత హక్కులు చట్టాలు అమలుకై రాబోయే రోజుల్లో పోరాటానికి గిరిజనులు సన్నద్ధం కావాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రావణ్కుమార్ పిలుపునిచ్చారు అంతక ముందు అరకు వ్యాలీ మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వర రావు గారి ఘాట్ వద్ద కు వెళ్లి నివాలు అర్పించారు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏ పి టి ఆర్ ఏ విలేకరుల బృందం మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు పద్మ రమ భూషణ్ రావు సూర్యకాంతం జ్యన ప్రకాష్ బాకూరు వెంకటరమణ. మహేశ్వరి. పాండురంగ స్వామి. వెంకట్రావు. సాగర సుబ్బారావు. శశిభూషణ్ నాయుడు. ఇతర నాయకులు అభిమానులు ఉన్నారు.





# కేలండర్ల పంపిణీ



కంచరపాలెం : జీవీఎంసీ 53 వ వార్డు వైసీపీ కార్పోరేటర్ అభ్యర్థి బర్కత్ అలీ ఆధ్వర్యంలో శుక్రవారం పలు మస్జిద్ ల వద్ద నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగ రూపొందించిన కేలండర్, స్వీట్ బాక్స్ లను పంపిణీ చేసారు. ఈ మేరకు మస్జిద్ -ఈ -అల్ ఖాదిర్ వద్ద ముస్లిం సోదరులకు కేలండర్ , స్వీట్ బాక్స్ ను అందజేసారు. సమస్యలు తొలగి కొత్త సంవత్సరంలో అందరు శుక సంతోశాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసీపీ మైనారిటీ నాయకులు షేక్, బాబ్జి, కోలని అద్యక్షులు మున్న తదితరులు పాల్గొన్నారు.



# వర్సిటీలో నూతన సంవత్సర సందడి



వీసీ ప్రసాద రెడ్డికి పుష్పగుచ్చం అందించి అభినందిస్తున్న రెక్టార్ ఆచార్య కె.సమత, పాలక మండలి సభ్యులు



వీసీ ప్రసాద రెడ్డికి పుష్పగుచ్చం అందించి అభినందిస్తున్న మళ్ల విజయప్రసాద్ తదితరులు

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నూతన సంవత్సర సందడి నెలకొంది. ఉదయం నుంచి వర్సిటీ అధికారులు, ఆచార్యులు, ఉద్యోగులు వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని కలసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య క్రిష్ణమంజరి పవార్, ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### రాజ్యసభ సభ్యులు వి. విజయసాయి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వీసీ ప్రసాద రెడ్డి

రాజ్యసభ సభ్యులు (ఎం.పి) వి.విజయసాయి రెడ్డిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### అనకాపల్లి ఎంపీ సత్యవతి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నూతన సంవత్సర శుభాకాంక్షలు



అచ్యుతాపురం : అనకాపల్లి ఎంపీ బి.వి సత్యవతి దంపతులను ఆమె క్యాంపు కార్యలయంలో శుక్రవారం పూడిమడక వైసిపి నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో...

పూడిమడక మాజీ ఉప సర్పంచ్, వైఎస్ ఆర్ టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి చోడిపల్లి అప్పారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేరుగు అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పరవాడ : మండలకేంద్రమైన పరవాడలో నూతన సంవత్సర వేడుకులు అంగరంఘ వైభవంగా జరిగాయి. రాత్రి నుండే ప్రతి ఇంట ముందు ముగ్గులుతో కిక్కరించాయి. 2020సంవత్సరానికి విడ్కోలు పలుకుతూ 2021 సంవత్సరానికి స్వాగతము పలికారు. ప్రతి ఒక్కరు తమ బందువులు,కుటుంబసభ్యులు, బందువులుతో కలిసి కొత్త సంవత్సర వేడుకులు అంగరంఘ వైభవంగా జరుపుకున్నారు.మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి,మాజీ శాసనసభ్యులు తనయుడు వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, టిడిపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాదరావు,మాజీ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, వైసిపి జిల్లాప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు, వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిర పురపు అప్పలనాయుడు, వైసిపి 79వ వార్డు వైసిపి నాయకులు కాసు అంజిరెడ్డి, అనకాపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ,పెందుర్తి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పైల జూనియర్ అప్పలనాయుడు,మండల వ్యవసాయ సలహ కమిటి చైర్మన్ కోనరామారావు మరియు ఇతర ప్రజాప్రతినిధులుకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చినవారితో వారి నివాసాలు కిక్కరించిపోయాయి. ఈకార్యక్రమంలో అయా పార్టిల నాయకులు,కార్యకర్తలు తథితర్లు పాల్గోన్నారు.

## ఉత్తమ గృహ నిర్మాణంలో

# జాతీయ బహుమతి గ్రహీత దుర్గకు ఘన సన్మానం



విశాఖపట్నం : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2019-20 పధకంలో భాగంగా గృహ నిర్మాణంలో ఉత్తమ పనితీరును కనబరిచిన ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణం శాఖ విశాఖపట్నంనకు జాతీయస్థాయిలో మూడవ ర్యాంకు రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన అన్నారు. శుక్రవారం, జివిఎంసి పరిధిలోని గాజువాక లోని 50వ వార్డునందు ఉప్పర కొలనీనకు చెందిన శ్రీమతి సాత్రబోయిన దుర్గ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2019-20 పధకంలో అందమైన ఇల్లును నిర్మించుకొని విశాఖపట్నం నకు మంచిపేరు తెచ్చిందని అన్నారు. జనవరి ఒకటవ తేదిన ప్రధాన మంత్రి అధ్యక్షతన జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలక్టరు, జివిఎంసి కమిషనర్ చేతులు మీదుగా సాత్రబోయిన దుర్గకు ప్రభుత్వం తరుపున అవార్డును అందజేశారు. సాత్రబోయిన దుర్గ కుటుంబం వెనకబడిన తరగతికి చెందిన ఉప్పర కులస్తురాలు. ఆమె,పూరి గుడిసెలో కుటుంబంతో నివసిస్తూ కూలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తూ ఉండేవారని,వర్షాకాలంలో ఆ గుడిసెలో వర్షపునీరు కారుతూ ఉండుట చేత ఇబ్బంది పడుతూఉండే వారని,ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు, విష పురుగుల భయం కూడా ఎక్కువుగా ఉండేదన్నారు.జివిఎంసి సమగ్ర సర్వే భాగంలో, ఈ కుటుంబాన్ని సర్వేచేసి, ప్రధానమంత్రి ఆవాస్ యోజనపధకంలో ఇంటిని స్వంతంగా నిర్మించుకొనే (బి.ఎల్.సి) పద్దతిలో, ఇంటి నిర్మాణానికి రూ.3.50లక్షలుమంజూరు చేయడం జరిగినది. అందులో సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి రాయితీ రూ.1.50లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం వారి రాయితీ రూ. ఒక లక్ష, లబ్ధి దారుడు పట్టుబడి ఒక లక్ష రూపాయలుపెట్టి ఇల్లు నిర్మిస్తారు. ఆమెకు గల స్థలంలో ఉన్న గుడిసెను పూర్తిగా తొలగించి, అదే స్థానంలో 440చ.అడుగుల్లో రెండు బెడ్రూములు, హాలు, వంటగది, బాత్రూము, టాయ్లెట్లు, మెట్లు, పిల్లలు చదువుకోవడానికి గాలి వెలుతురు వచ్చేలా ఎంతో అందంగా చక్కని రంగులలో ఇల్లు కట్టుకున్నందుకు

కేంద్ర ప్రభుత్వం, ఆమెను ఉత్తమ లబ్ధిదారురాలిగా గుర్తిన్చినందున నగర ప్రతిష్ట ఎంతో పెరిగిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే, జివిఎంసికి గృహ నిర్మాణాలలో క్రమశిక్షణతో నిర్వహణ చేపట్టినందుకు ఉత్తమ కార్పోరేషన్ గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినదని, కమిషనర్ తెలిపారు. ఇదే స్పూర్తితో, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రతిష్టాత్మక పధకమై పేదలందరికి ఇండ్లు నిర్మించి, జాతీయ స్థాయిలో విశాఖకు మరింత గుర్తింపు తెచ్చేందుకు పాటుపడతామని కమిషనర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలక్టరు వి. వినయ్ చంద్, జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన, పి.డి.(యు.సి.డి.) వై. శ్రీనివాసరావు, గృహనిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన 61వ వార్డ్ తెదేపా కార్పొరేటర్ అభ్యర్థి సర్వసిద్ధి శ్రీలక్ష్మి



ములగాడ: విశాఖ పృశ్చిమ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే గణ బాబుకు 61వార్డ్ తెదేపా కార్పొరేటర్ అభ్యర్థి సర్వసిద్ధి శ్రీ లక్ష్మి నూతన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే గణబాబు ను కలిసి పుష్పగుచ్చాన్నిచ్చి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లా డుతూ ప్రజలతో మమేకం మై ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అలాగే ఈ ఏడాది లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని, నగర మేయర్ ను మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు ఇవ్వాలని కోరారు. శ్రీలక్ష్మి వెంట పశ్చిమ తెదేపా 62వార్డ్ నాయకులు సర్వసిద్ధి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పింఛన్లు పంపిణీ



మాకవరపాలెం : మాకవరపాలెం మండలం బూరుగుపాలెం సచివాలయ పరిధిలో కొత్త పింఛన్లను శుక్రవారం మాకవరపాలెం మండల వైసిపి అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి వి.గంగరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# 98వ వార్డులో లబ్ధిదారులకు మంత్రి అవంతీ చేతుల మీదుగా పట్టాల పంపిణీ



సింహాచలం: 98 వ వార్డు సింహాచలంలో 2 వేల 300 మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలను పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంత్రి చేతులమీదుగా పట్టాలు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలు ఎవరూ నమ్మొద్దని హితవు పలికారు. ఏదైతే ఆనాడు తమ నాయకుడు పాదయాత్రలో పేద ప్రజలకు మాట ఇచ్చారో అవన్నీ 90 శాతానికి పైగా నెరవేర్చారని..అది సంవత్సరం లోపే హామీలన్నీ నెరవేర్చారని మంత్రి అవంతి శ్రీనివాసరావు అన్నారు. చంద్రబాబు హయాంలో పేద ప్రజలకు ఇండివిద్యువల్ గా స్థలాలను ఇవ్వలేదని అన్నారు. ఒక్క రూపాయికూడా అవినీతి లేకుండా ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతోందనన్నారు. ఒకవేళ ఇంకెవరైనా అర్హులంటే పట్టాలకు పెట్టుకుంటే 90 రోజులలోనే తమ సచివాలయం సిబ్బంది వొచ్చి పట్టాలను అందించడం జరుగుతున్నదన్నారు. సింహాచలం దేవస్థానం భూసమస్య కూడా ఇచ్చిన మాట ప్రకారం న్యాయస్థానం అనుమతులతో పరిష్కరిస్తామన్నారు.

98 వార్డ్ వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ అభ్యర్థి ఎర్ర వరాహ నరసింహ ఆధ్వర్యంలో పట్టాల పంపిణీ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు, 89 వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ అభ్యర్థి దొడ్డి కిరణ్, వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు కర్రి సత్తిబాబు, పీతల అప్పలరాజు,లంక సత్తిబాబు, దాసర కనకరాజు, శ్రీనివాస్ యాదవ్, సిగడం తాతబాబు, అక్కి రెడ్డి శ్రీను, ఆకుల నాగరాజు, మహిళలు వాలంటరీ లు, సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే రాజుకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు



చోడవరంలో మాజీ ఎమ్మెల్యే రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

చోడవరం : ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా చోడవరం మాజీ శాసనసభ్యులు కె ఎస్ ఎ ఎస్ రాజు టిడిపి శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రాజు ఇంటి వద్దకు మర్యాదపూర్వకంగా వెళ్లి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తుల తాతయ్య బాబు , షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ మల్లు నాయుడు, మాజీ ఎంపీపీలు పెదబాబు, కొండ తల్లి మాజీ జెడ్పీటీసీ సభ్యులు కనిశెట్టి మత్స్య రాజు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, దొడ్డి కిషోర్, వేగి శ్రీనివాసరావు, ఏడువాక లక్ష్మణ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నాని కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మజ్జి గౌరీ శంకర్ , పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దాసరి అప్పలనాయుడు , కనిశెట్టి రామునాయుడు , కనిశెట్టి నాగరాజు , రొంగలి సోమినాయుడు ఏడువాక అర్జునరావు, ముడుసు గోవిందా, బి.ఈశ్వరరావు, టి శ్రీను, పల్లా అర్జున్, వేగి ముత్యాలనాయుడు, పీలా గణేష్ (రత్నం రెస్టారెంట్), వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ శ్రేణులకు ప్రజలకు అభిమానులకు

## ఆంగ్ల నూతన సంవత్సర 2021 శుభాకాంక్షలు



గాజువాక: బీజేపీ శ్రేణులకు ప్రజలకు అభిమానులకు ఆంగ్ల నూతన సంవత్సర 2021 శుభాకాంక్షలను గాజువాక బీజేపీ కన్వీనర్ డాక్టర్ కర్ణంరెడ్డి నర్సింగరావు తెలిపారు. శుక్రవారం ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ బీజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.ఎన్ మాధవ్ బీజేపి కు గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి. నరసింగరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి, సాలువాతో సత్కరించి,పండ్లు అందజేసి,ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ యం.పి కంబంపాటి హరిబాబుకు,విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మేడపాటి.రవీంద్ర కు సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన వారిలో గాజువాక బీ.జే.పి నాయ కులు సిరసపల్లి .నూకరాజు , వర్రి.లలిత, శ్రీరాంమూర్తి, బొండా.యల్లాజీ,బొండా.శ్రీదేవి,శశిగిరిధర్,రాహుల్ ,రమాబాయి రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షుడిగా కరణంరెడ్డి.నరసింగరావు ,జాతీయ స్థాయి క్రీడాకారులు సునీల్ కుమార్,సీనియర్ కోచ్ పోలరాజు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి బాధితులకు జీవన జ్యోతి




శ్రీకాకుళం : అనాథ హెచ్.ఐ.వి. బాధితులకు పౌష్టికాహారం అందించే కార్యక్రమాన్ని నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ జె నివాస్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. హెచ్.ఐ.వితో బాధపడటం అందులోనూ అనాథలుగా ఉండటం వంటి అంశాలను స్వయంగా గ్రహించిన జిల్లా కలెక్టర్ కు మానవతాధృక్పధాన్ని మరో సారి చాటుకున్నారు. పేద, బడుగు వర్గాలకు ఎప్పుడూ అండగా ఉండేందుకు ఆలోచించే కలెక్టర్ నివాస్ మానస పుత్రికగా జీవన జ్యోతి ఆవిర్భవించింది. జిల్లాలో అనాథలుగా ఉన్న చిన్నారులు హెచ్.ఐ.వితో బాధపడుతున్నారని తెలుసుకున్న నివాస్ తక్షణం ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాలని సంకల్పించారు. దీని కొరకు విరాళాలు సేకరించి తద్వారా వచ్చిన ఆదాయంతో నడపుటకు నిర్ణయించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యులు రూ.31 లక్షలు, వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు అందించిన విరాళాలు దాదాపుగా కోటి రూపాయలు కార్పస్ నిధిగా ఏర్పాటు చేయడం జరిగింది. జనవరి నుండి వంద మంది హెచ్.ఐ.వి బాధితులకు పౌష్టికాహారం అందించుటకు గాను ప్రణాళిక శాఖకు చెందిన ఉద్యోగులు ముఖ్య ప్రణాళిక అధికారి ఎం.మోహన రావు నేతృత్వంలో రూ.1,00,116 చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేసారు. ఈ నిధులతో ఈ నెల 25 కిలోల బియ్యం, 2 కిలోల గోధుమ పిండి, ఒక కిలో పప్పు, రెండు కిలోల పంచదార, ఒక హార్లిక్స్ ప్యాకెట్, గ్రుడ్లు అందించడం నిర్ణయించారు. జిల్లా రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు విరాళంగా అందించిన దాదాపు రూ.3 లక్షలతో ఆరు నెలల కాలం బియ్యం మినహా ఇతర పౌష్టికాహారంతోపాటు మిగిలిన సరుకులు అందించుటకు నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బెజ్జిపురం యూత్ క్లబ్ రూ.10 వేలు విరాళంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి బాధితులకు మంచి పౌష్టికాహారం అవశ్యమన్నారు. పౌష్టికాహారం అందించుటకు జీవన జ్యోతి కార్యక్రమాన్ని రూపకల్పన చేసామన్నారు. ఇప్పటి వరకు స్వయం సహాయక సంఘాలు, ఉద్యోగులు, సంస్థలు విరాళంగా అందిస్తూ మంచి కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. సమాజంలో వివిధ కారణాల వలన వివిధ సామాజిక రుగ్మతలతో కొంత మంది బాధపడుతున్నారని, అందులో చిన్నారులు కూడా ఉండటం విచారకరమన్నారు. నూతన సంవత్సరం నుండి వారి బాధలు తొలగాలని, వారికి మంచి భవిష్యత్తు చేకూరాలని ప్రార్ధిస్తున్నానని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాలని ఆయన పేర్కొంటూ ఎంతో మంది సుహృయులు ఉన్నారని వారు ముందుకు వచ్చి విరాళాలు అందించి బాధితుల అభ్యున్నతికి తోడ్పాటును అందించాలని కోరారు. ప్రణాళిక శాఖ ఉద్యోగులు విరాళాలు అందించుటకు ఎప్పుడూ ముందుండటం ప్రశంసనీయమని ఆయన అన్నారు. 2020 సంవత్సరం కరోనాతో సమస్యలు ఎదుర్కొన్నామని, 2021 సంవత్సరంలో కరోనా పూర్తిగా అంతమై ప్రతి ఒక్కరూ పూర్తి ఆరోగ్యంగా, క్షేమంగా ఉండి హాయిగా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. జీవన జ్యోతి కార్యక్రమాన్ని డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. దుర్గా ప్రసాద్ అనే 18 సంవత్సరాల బాలుడు ఉదర సంబంధిత వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తక్షణం స్పందించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మంచి వైద్యం అందించుటకు ఆదేశించారు. రెడ్ క్రాస్ నుండి నెలకు రెండు వేల రూపాయల ఆర్ధిక సహాయాన్ని కొద్ది నెలలపాటు అందించాలని రెడ్ క్రాస్ అధ్యక్షులు పి.జగన్మోహన రావును ఆదేశించారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ బి.శాంతి శ్రీ మాట్లాడుతూ హెచ్.ఐ.వి బాధితులకు మందులతో పాటు చక్కని పౌష్టికాహారం అందంచాలని తద్వారా ఆరోగ్యం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్ష అన్నారు. ఇందులో భాగంగా జీవన జ్యోతి కార్యక్రమం చేపట్టామని చెప్పారు. జీవన జ్యోతి కార్యక్రమానికి దాతలు విరాళాలను అందించవచ్చని చెప్పారు. జీవన జ్యోతి అకౌంట్ నంబరు- 142710100074446, ఐ.ఎఫ్.సి కోడ్ యు.బి.ఐ.ఎన్ 0814270, యూనియన్ బ్యాంకు, కలెక్టరేట్ బ్రాంచ్ కు అందించవచ్చని కోరారు.

ఈ కార్యక్రమంలో బెజ్జిపురం యూత్ క్లబ్ అధ్యక్షులు ఎం.ప్రసాద రావు, రెడ్ క్రాస్ సభ్యులు పెంకి చైతన్య కుమార్, డి.ఆర్.డి.ఏ పరిపాలన అధికారి దొర, సి.పి.ఓ కార్యాలయ డిప్యూటి ఎస్.ఓ వరహాల రావు, సంజీవ్ కుమార్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాంప్రదాయానికి తెరతీసిన వెంకునాయుడు



అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురం వైసిపి నాయకులు కూండ్రపు వెంకు నాయుడు నూతన సాంప్రదా యానికి తెరతీశారు. శుక్రవారం ఆయన నూతన సంవత్సర పర్వదినాన్ని పురష్కరించుకొని పోలీస్ క్వాటర్స్ ప్రక్కన ప్రజలు కూర్చోడానికి తన సొంత నిధులు రూ. 30 వేలు తో 6 బెంచీలను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా పలువురు ఆయనకు పుష్ప గుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో కిల్లాడి రమణ, కిల్లాడి కృష్ణ, పంచదార్ల నరేష్, రాజాన నాయుడు, పంచదార్ల రవి , నీలం వెంకన్న, రెడ్డి నాగ అప్పారావు , సీరా చిరంజీవి తదితరులు ఉన్నారు.

# ప్రజా ప్రతినిధులకు అధికారులకు హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన పరవాడ న్యూ ప్రెస్ క్లబ్





పరవాడ : మండలకేంద్రమైన పరవాడలో గల సిఐ ఉమామహేశ్వరరావును స్దానిక తహశీల్దార్ బివిరాణికు,వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, మాజీ జడ్పిటిసి సభ్యులు పైలజగన్నాదరావు,మాజీఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, పెందుర్తి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి బండారుఅప్పలనాయుడు, జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు,వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు,79వ వార్డు వైసిపి నాయకులు కాసు అంజిరెడ్డినిపరవాడ న్యూ ప్రెస్ క్లబ్ ప్రతినిధిలు శుక్రవారము కలిసి పుష్పగుచ్ఛము అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలోన్యూ ప్రెస్ క్లబ్ ప్రతినిధిలు తథితర్లు పాల్గోన్నారు.





ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి. మంత్రులు బొత్స సత్యనారాయణ, అనిల్ కుమార్ యాదవ్ మరియు నార్త్ అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రతినిధి పి. రత్నాకర్. అనంతరం టీటీడీ వేదపండితుల ఆశీర్వచనం చేశారు.

# రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు



విశాఖపట్నం : విశాఖ సితమ్మధార లోని క్యాంప్ కార్యాలయంలో.. నూతన సంవత్సర సందర్భంగా గా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి, క్రిడా శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ను కలసి అధికారులు, అధికారులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు శుక్రవారం తెలియచేసారు. జిల్లాలోని ఉన్న ప్రముఖులు , అధికారులు, అనేక ప్రాంతాల నుంచి అభిమానులు, వివిధ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలియచేసిన వారిలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు, నగర అధ్యక్షులు వంశీకృష్ణ, విశాఖ పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు మల్ల విజయ ప్రసాద్, విశాఖ ఆర్డీవో, అనకాపల్లి ఆర్డీవో, తదితరులు ఉన్నారు.

అనంతరం వీఎంఆర్డీఏ కార్యాలయంలో వద్ద రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని కలసి మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.

అనంతరం భీమిలీ నియోజకవర్గ లో మంత్రి వర్యులను కలసిన వారిలో జోనల్ కమీషనర్ గోవిందరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెద్దబాబు, నియోజకవర్గంలో ఉన్న మండల అధికారులు వచ్చి మంత్రి కి శుభాకాంక్షలు తెలియజేశారు.





# జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ ను కలిసిన అధికారులు





విశాఖపట్నం : 198 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ను పలువురు అధికారులు కలసి శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం మరియు కలెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన వారిలో జివియంసి కమీషనర్ జి. సృజన, జిల్లా జాయింట్ కలెక్టర్లు వేణుగోపాల్ రెడ్డి, పి. అరుణ్ బాబు, ఐటిడిఎ పిఓ ఎస్. వెంకటేశ్వర్, నర్సీపట్నం సబ్ కలెక్టర్

నారపురెడ్డి మౌర్య, జాయింట్ కలెక్టర్-3 గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. ప్రసాద్, ఆర్డిఓలు పెంచల కిషోర్, సీతారామారావు, జడ్పిసిఇఓ నాగార్జున సాగర్, జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర్ రెడ్డి, ఎస్ఎస్ఎ పి.ఓ. మల్లిఖార్జున రెడ్డి, డిటిసి రాజరత్నం, ఎస్.సి.కార్పొరేషన్ ఇడి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.













# జివియంసి కమిషనర్ డాక్టర్ జి.సృజనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



గాజువాక: విశాఖ జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.సృజనకు గండేరు నిరీక్షణరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిరీక్షణరావు మాట్లాడుతూ జీవీఎంసీ కమీషనర్ కు ప్రధాని మంత్రి నేడు విడియె కాన్ఫరెన్స్ ద్వారా జాతీయ అవార్డు అందజేసిన సందర్భంగా గండేరు నిరీక్షణరావు పుష్ప గుచ్చాలతో శాలువాతో సత్కరించారు. విశాఖ జిల్లా లో జాయింట్ కలెక్టర్ గా పనిచేస్తున్నా సమయం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. జీవీఎంసీ లో కూడా మంచి అభివృద్ధి పనులు చేపడుతున్నందుకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి జాతీయ అవార్డు ప్రకటించడం విశాఖ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అభివృద్ధి పనులకు అధికారులు,రాజకీయ నాయకులు అందరూ సహకరి స్తే మరెన్నో అభివృద్ధి పనులు చేపడతామని మున్సిపల్ కమిషనర్ జి.సృజన తెలిపారు. జాతీయ అవార్డు రావడం ప్రజలు ఉద్యోగులే కారణమని, ఎన్ని అవార్డులు వచ్చిన విశాఖ ప్రజలకే అంకితం అన్నారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి రవితేజ,సరస్వతి పాల్గొన్నారు.



# భారత నావికాదళానికి కొత్త శక్తి

*10 డ్రోన్లను కొనేందుకు అంగీకరించిన కేంద్రం*



దిల్లీ: ఇప్పటివరకూ అమెరికా డ్రోన్లను లీజుకు తీసుకొని వినియోగించుకున్న భారత నావికాదళానికి 10 నూతన డ్రోన్లను కొనేందుకు కేంద్రం అంగీకరించింది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన నిఘా సామర్థ్యాలను విస్తరించేందుకు నావికా దళానికి ఈ డ్రోన్లు ఎంతగానో ఉపకరిస్తాయి. "భారత నావికాదళ అభ్యర్థన రక్షణ మంత్రిత్వ శాఖ దృష్టికి వచ్చింది. ఈ మానవ రహిత వ్యవస్థను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం రూ.1,300 కోట్లు వెచ్చిస్తోంది" అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బై గ్లోబల్ కేటగిరీ కింద నేవీ ఓపెన్ బిడ్ ద్వారా ఈ డ్రోన్లను కొనుగోలు చేయనుంది. "వీటిని సముద్రజాలల్లో నిఘా కోసం వినియోగిస్తారు. ముఖ్యంగా చైనీయుల కార్యకలాపాలతో పాటు ఇతరుల కదలికలు గుర్తించడంలో సహకరిస్తాయి" అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.



*సంఘ సేవకురాలు, శ్రీ కార్తికేయ రిసార్ట్స్ ఎండి, విశాఖ ఉత్తర నియోజకవర్గ 48 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి బొడ్డేటి అనురాధ ముఖ చిత్రపటంతో బొగ్గు శ్రీను మిత్ర మండలి సభ్యులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర - 2021 ప్రత్యేక క్యాలెండర్ ను స్థానిక బర్మా క్యాంపు నూకంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బొగ్గు శ్రీను మిత్ర మండలి సభ్యులు స్థానిక వార్డు నాయకులు సమక్షంలో క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బొగ్గు, గొంప కళ్యాణ్ శ్రీనివాస్, దీనబంధు, విజయవాడ శ్రీను, పొలమర శెట్టి గణేష్, రఘు, కార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.*

# "కోవిడ్-19 వాక్సిన్ ట్రైయల్ రన్" నిబంధనల ప్రకారం నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం : 'కోవిడ్-19 వాక్సిన్ ట్రైయల్ రన్"ను శనివారం జిల్లాలో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో శుక్రవారం నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటి జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కరోనా వాక్సిన్ వేయుటకు ముందుగా విధి విధానాలు పక్కాగా నిర్వహించేందుకు ట్రైయల్ రన్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రైయల్ రన్ ను శనివారం నగరంలో ఈ.ఎన్.టి. ఆసుపత్రి, ప్రథమ ఆసుపత్రి, ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం, సింహాచలంలలో నిర్వహించేందుకు ఎంపిక చేశామన్నారు. ట్రయిల్ రన్ ను దేశంలో నాలుగు రాష్ట్రాలలో ఇప్పటికే చేపట్టారని, మన రాష్ట్రంలో కృష్ణ జిల్లాలో నిర్వహించినట్లు తెలిపారు. త్వరలోనే దేశంలో కరోనా వ్యాక్సిన్ వచ్చే అవకాశం ఉన్నందున ఇటువంటి ట్రయిల్ రన్ నిర్వహించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు చెప్పారు. వాక్సిన్ ను రవాణా చేసే విధానం, వాక్సిన్ వేసే ప్రదేశం వద్ద వాటిని భద్రపరిచే విధానం, బందోబస్తు విధానం పక్కాగా నిర్వహించాలని అన్నారు. వాక్సిన్ వేసే కేంద్రంలో వేచి ఉండేదుకు, వాక్సిన్ వేసేందుకు, పరిశీలనకు మూడు గదులు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పుడు చేసేది కేవలం "డ్రై రన్" మాత్రమేనని, అంటే ఎటువంటి మందులను లేదా ఇంజెక్షన్లను వేయరని, కేవలం మాక్ డ్రిల్ గా మాత్రమే చేపట్టినట్లు చెప్పారు ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

వాక్సిన్ కేంద్రం వద్ద ఎన్నికల పోలింగు కేంద్రం వద్ద విధంగానే అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలన్నారు.వాక్సిన్ కేంద్రం వద్దకు జాబితాలో ఉన్న వ్యక్తులను మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ తీసుకునే లబ్ధిదారులుగా వైద్య సిబ్బందే ఉంటారని చెప్పారు. వారిని వాక్సిన్ అనంతరం పరిశీలన (అబ్జర్వేషన్) గదిలో ఉంచి కనీసం 30 నిమిషాలు పరిశీలించడం జరుగుతుందన్నారు. వాక్సిన్ కేంద్రం వద్ద అంబులెన్సు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం 9 గంటల నుండి వాక్సిన్ ట్రైయల్ రన్ ప్రారంభం అవుతుందని, ప్రతి కేంద్రంలో 25 మందికి వ్యాక్సిన్ వేసే విధంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. వాక్సిన్ కేంద్రంలో బయో వేస్ట్ డిస్పోజ్ చేయుటకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు.

వ్యాక్సిన్ వచ్చిన తర్వాత ముందుగా హెల్త్ కేర్ వర్కర్స్ కు వ్యాక్సిన్ను వేస్తారని, తరువాత ఫ్రెంట్ లైన్ వర్కర్ లైన రెవిన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్య, మున్సిపల్ సిబ్బంది అంగనవాడి కార్యకర్తలకు వేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా మిగిలిన శాఖలలో వున్న ఉద్యోగులలో తీవ్ర అనారోగ్య సమస్యలు (కోమోర్బిడిటీస్) కలిగి ఉన్నవారికి వేయడం జరుగుతుందన్నారు. మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకుని ప్రజలకు వ్యాక్సిన్ వేసే అవకాశం ఉన్నందున మండల తాసిల్దార్ లకు ఈ విషయమై పూర్తి అవగాహన కల్పించాలని సబ్ కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సృజన జాయింట్ కలెక్టర్లు ఎమ్.వేణుగోపాల రెడ్డి, పి.అరుణ్ బాబు, పాడేరు ఐటీడీఏ పీవో ఎస్.వెంకటేశ్వర్, నర్సీపట్నం సబ్ కలెక్టర్ ఎన్.మౌర్య, డిఆర్వో ఏ.ప్రసాద్, ఆర్డీవోలు కె.పెంచల కిషోర్, సీతారామారావు, లక్ష్మీశివజ్యోతి, ఏఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సూర్యనారాయణ, డి.ఆర్.డి.ఏ. పి.డి వి. విశ్వేశ్వరరావు జీవీఎంసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాస్త్రి, డాక్టర్ దేవిమాధవి, యునిసెఫ్ ప్రతినిధి, యు.ఎన్.డి.పి. ప్రతినిధి పావని, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com